# కవీశ్వర్.........

డి. రామారావు
(సారస్వత సమితి)

ప్రతడొక కవి—

అతడు రచించిన ప్రతిరచననీ—యెంతో ఆదరంతో—అభిమానంతో—సంతోషంతో అభినందిస్తూంది సంఘం—యీ సంఘమే—ఆ కవీశ్వరుని చూచి—వెక్కిరిస్తూ, యేవగించుకుంటూంది గూడా.

అతడి రచనలని ఆదరించడం దేనికి—?

అతడి రూపం చూచి అసహ్యించుకోడం దేనికి—?

ఇదే సృష్టి విచిత్రం—సంఘ విచిత్రం గూడా—సృష్టించిన అతగాడి కవితాకన్య అపూర్వ శోభలతో—నృత్యంచేస్తూ మధుర కంఠ స్వరంతో-గానాలాప మరందంజిమ్మి-ఆనందలహరిలో నుర్రూతలూగిస్తూవుంటే—ఆనందిస్తూ భేష్-భేష్—అంటూ చప్పట్లుకొట్టి వుత్సాహం గనపరిచేదీ యీసంఘమే-

లోకంలో వకభయంకర ప్రళయ రాక్షసిగా చెలామణీ అవుతూంటే దరిద్రదేవత తన కరాళ ధంష్ట్రలతో ఆకవిని గిజగిజలాడిస్తూవుంటే సాధాల మీద విహరిస్తూ—ఏభ్రాసి వెధవ—దరిద్ర నారాయణుడు—అంటూ తప్పించుకు తిరిగేదీ యీ సంఘమే—

ఈ భేదభావం దేనికి—?

స్వార్థంకోసం అని చెప్పవచ్చునా—?

పవిత్రమయ భారతావనిలో జరుగుతూంటే అవినీతి కార్యాలు కళ్లారా చూస్తూ సహించలేక రచిస్తాడా కవి—అవి పత్రికలు ప్రచురించనీ ప్రచురింపకపోనీ చిత్రించడమే అతని పరమావధి—

కలంపట్టి తన కవితాకన్యకకి మెరుగులు దిద్దుతూవుంటే సమయంలో—

"ఒరే అబ్బీ!—కూటికీ గుడ్డకీ పనికిరాని యీ కవిత్వాన్ని పట్టుకు యేడుస్తావేమిటి—?" అని తన తల్లి స్వలాభావృతయై పల్కుతూవుంటే—ఆకవి మనః ఫలకం యెంతగా చితికివుంటుంది—?

అది గ్రహించిందా ఆతల్లి—?

"ఎందుకొచ్చిన వెధవ రాతలు...బుద్ధిలేక పోతే సరే ఏకుచెవుల... వె...కి అంటూ ఆముసలిది తన నోటి దురద తీరేలా తిడుతూవుంటే- ఆభావజుని హృదయం యెంత విలపిస్తుంది—

అయితే ఆ కవి సారస్వతం మీదవున్న అభిమానం—చంపుకోగలడా—?

"నాధా! సంఘం-సంఘం-అంటూ యెందుకిలా వాపోస్తారు—యీ సంఘానికి చైతన్యంలేదు—యిది పాషాణంలాంటిది—స్వార్థ పరులనే యీ పాషాణం తనమీద యెక్కించుకుంటుంది—మీ రాతలుమాని మెచ్చుకోవడమేగాని ఆదరించడం చేతగాదు—మీ రాతల వాదరిస్తే మిమ్మలనవాదరిస్తారు—మీకు ధనంవున్నా జీతంవున్నా మీరు దరిద్రులే—దరిద్ర దేవత ప్రతిక్షణం మిమ్మలని నలిపి నలిపి విడుస్తూ వున్నాది— కారణం—గ్రహించేరా?—? మీ స్వాతంత్ర్యము—మీ సంపద—సారస్వత సేవకై వెచ్చించడంచేతనే —గ్రహించండి—దేనివల్ల సౌఖ్యం లేకపోవడం సరిగదా—దరిద్రం కోరి వరిస్తుంది—యీలంకె తప్పించుకోండి—"

అంటూ తన భార్య చెపుతూంటే అతని హృదయకుసుమం అంతులేని ఆలోచనా మారుతంలో తగుల్కొని "టపటప" కొట్టుకుంటుంది—

అతడి గృహంలో—అశాంతి-చికాకు బాని సత్వం—దరిద్రం—తాండవిస్తూవుంటే—

అతడి హృదయంలో—శాంతి—దయా—సహనం—విచారం—స్వాతంత్ర్యం-బావుటా యెగరవేస్తుంది—

అతడిగురించి లోకంమాత్రం—

"గొప్ప కవి—అతని కవిత్వంలో గంభీర నృత్యంచేస్తుంది. భావాలు వున్నతస్థానం ఆక్రమిస్తాయి—అయితేనేం— చేతకాని దద్దమ్మ—జీతం తెచ్చుకున్నా పెళ్ళాన్ని పోషించుకోలేని చవట—అతడి రాతలకీ చేతలకీ చాలా తేడా వుంది-వకింటిలో పుట్టి—డబ్బు కోసం—వకింటి పేరు పెట్టుకు బ్రతుకుతూండే యేభ్రాసి—"

అంటూ తన కాకి స్వభావం తెలియజేస్తుంది-

బానిసదేశం—బధాచోర్ అంటూ తనయినుప హస్తాలతో పట్టుకుంది—

ఆకవి జీవితాన్ని...అబ్బా!...వ్రా-ఆదరిద్ర దేవత వికటాట్టహాసంచేసి తన యినుప సంకెళ్ళతో-బంధించింది—

బంధువులు...యీర్ష్యఅనే చురకత్తి చేబూని ఆకవి జీవితాన్ని తూట్లు—తూట్లు...చేసేరు—

సంఘం—పాపం—పాపం—అయ్యో-మంచివాడు—అంటూ గాయంలో కారం జల్లడంమొదలు పెట్టింది—

ఆకవిరాట్—యీ బానిసదేశంలో చిక్కి-బంధువులవల్ల—దారిద్ర్యంవల్ల—సంఘంవల్ల- బాధపడి—చావవలసినదేగాబోలు—

యేమో-ఆ కవీశ్వర్ తుదిరాతయేలా వుందో!

---

(13 వ పేజీనుండి)

కాని-శ్రీనివాసుని బ్రతుకే చిమ్మచీకటి. ఎడారిగామారిన తన శూన్యజీవితానికి శోకిస్తూ, ఒక పాడుగుళ్ళో పడిపోయాడు. ఆబాటనపోయే లంబాడీ తండాచూచి చేరదీశారు. తండానాయకుడి కూతురు కుంజి ఆయనమీద కన్నువేసింది. ఎన్నోయెత్తులు వేసింది కాని శ్రీనివాసుడి హృదయంలో యింకా భాగ్యలక్ష్మి చిందులు త్రొక్కుతూనేవుంది. కుంజి-బాధపడలేక బయలుదేరి యాత్రికులతో కలిసి తిరుపతి చేరుకున్నాడు.

ఒకనాడు భజనమందిరంలో పాడుతూండగా కొడుకుకోసం వెదకుతున్న ధర్మన్నచూచి-ఎలాగో ఒప్పించి తిరిగీ యింటికి తీసుకొచ్చాడు. అందరికీ ఆయనరాక ఆనందంగానే యున్నది. కాని అదివరలో ఆయనతోకలిసి బళ్ళో పనిచేస్తూ, ఆయన్ని ప్రేమించి, కోరిక తీర్చుకోలేక కుమిలిపోతున్న కామాక్షిఅనే పంతులమ్మ శ్రీనివాసరావును సమీపించిమళ్లీ తనకోరిక వెళ్లబెట్టింది.

శ్రీనివాసరావు అంగీకరించలేదు. కామాక్షి కడుపుమండి భాగ్యలక్ష్మికీ నీకూ సంబంధం వున్నదనీ మళ్లీ ఆమెసంసారం పాడుచెయ్యటానికే వచ్చావని చాటుతాననీ బెదరించింది. శ్రీనివాసుడిగుండె చెదిరిపోయింది. ఆ అమాయకురాల్ని పాతివ్రత్యం నేనే లోకానికి చాటుతానని-భర్తకు తెలుపుతానని బయలుదేరాడు.

అంతకుముందే- క్లబ్బులో మిత్రుల వెటకారపు మాటలతో-తన అపోహకల్పనలతో, దారితప్పిన మనస్సుతో-విశ్వనాథరావు భాగ్యలక్ష్మిని అనుమానించి-యిల్లు వెళ్ళకొడుతున్నాడు. ఆ మసయానికే శ్రీనివాసుడువెళ్ళి ఆమె నిర్దోషిత్వం వెల్లడించాడు. ఉపకారచింత అపకారమేచేసింది. అతని అనుమానం దృఢమైంది. భాగ్యలక్ష్మిని కొడుక్కూడా దూరంచేసి బజారులోకి నెట్టివేశాడు. ఆదృశ్యంచూసి శ్రీనివాసుడు మతిభ్రష్టుడైనాడు. మళ్ళీ ఆ భాగ్యలక్ష్మి సంసారం చక్కబడుతుందా? శ్రీనివాసుడేమవుతాడు?

శ్రీ రేణుకా ఫిలిమ్సువారి 'భాగ్యలక్ష్మి' లో చూడండి.